# తెలంగాణ సంస్కృతికి మూలం బతుకమ్మ పండుగ

- భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట




**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :** తెలంగాణ సంస్కృతికి మూలం బతుకమ్మ పండుగ అని భద్రాచలం సబ్ కలెక్టర్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక మెడికల్ కాలనీలో ముత్యాలమ్మ గుడి వద్ద సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మహిళల ఐకమత్యానికి వేదికగా నిలిచే పండుగగా బతుకమ్మ పండుగ నిలుస్తుందన్నారు. బతుకమ్మ, దసరా పండుగలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఘనంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన సతీమణి మహిళలతో కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూల పండుగను ఉత్సాహ వాతావరణంలో జరుపుకున్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 1 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5






# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

## రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:** జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహించనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి ,గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ , నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా , గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని , అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయన్నారు, గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి , ఎంపిటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపిటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపిటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపిటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,


మిగతా 2 లో...


# గుండాల జడ్పీటిసీ ఎన్నికలపై రాజకీయ కసరత్తు

- అందరి చూపు గుండాల వైపే
- రిజర్వేషన్ ఖరారుతో ఆసక్తి రేపనున్న గుండాల
- జడ్పీ చైర్మన్ పీఠం కోసం ఆశావాహులు ఎందరో
- తక్కువ ఓటర్ల ఉండడం వల్లనే కారణమా!









**గుండాల, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:** జిల్లాలో 22 మండలాల లో రెండు స్థానాల్లోనే జడ్పిటిసి జనరల్ రిజర్వేషన్ రావడంతో గుండాలపైనే అందరి చూపు పడడంతో జడ్పీటిసీ ఎన్నికలపై రాజకీయ కసరత్తు మొదలైందనే చెప్పొచ్చు. జిల్లా జడ్పీ చైర్మన్ జనరల్ రిజర్వేషన్


మిగతా 2 లో...


# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించండి

- సింగరేణి సిఎండిని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను మంగళవారం సంస్థ ప్రధానకార్యాలయంలో సీఎండీని కలిసి పలు ప్రతిపాదనలు ఆయనముందుంచారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరడం


మిగతా 2 లో...

## నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి...)

జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డిఎస్పి ఆఫిసు మీదుగా హేమచంద్రాపురం గ్రామంవరకు వున్నా రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిధిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్నిర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరామని తెలిపారు. సింగరేణి కార్మిక వాదాలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలికవసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని . కార్మికవాదాల్లో శిధిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనపై సిఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల కు తీవ్ర అన్యాయం

- **ఏ ప్రభుత్వం వచ్చిన షెడ్యూల్డ్ కులాలకు ఒరిగింది ఏమి లేదు**
- **మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి సురేష్**



**అశ్వాపురం, సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి దినపత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్ ప్రక్రియలో బీసీ ల రిజర్వేషన్ ల విషయంలో 2024 లో చేపట్టిన కులగణన ఆధారంగా 42% ఇస్తే,SC లకు మాత్రం 2011జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కేటాయించడం దుర్మార్గం అని SC లకు ఉన్న 15%రిజర్వేషన్ నిన్న ప్రకటించిన స్థానిక రిజర్వేషన్ లలో కనపడలేదు అని జిల్లా మొత్తం 22 జడ్పీటీసీ లకు గాను 1జడ్పీటీసీ,ఎంపీపీ అయితే అసలే లేదు , జిల్లా మొత్తం 233 ఎంపీటీసీ లకు గాను 5 ఎంపీటీసీ లు కేటాయించడం ఏ ప్రాతిపదికనా చేసారో చెప్పాలి. అని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్ లలో ఓటమి భయంతో ఇటువంటి కుట్రలు పన్నుతున్నదని దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని అని ఇకనైనా షెడ్యూల్ కులాలు విషయం లో ప్రభుత్వం ఆలోచన చేయాలి అని వారు కోరారు.

## కనకదుర్గ మండల అన్న వితరణ



**టేకులపల్లి,సెప్టెంబర్30,ప్రజాజ్యోతి:** టేకులపల్లి బ్రహ్మంగారి వీధిలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి మండపం వద్ద మంగళవారం బిఆర్ఎంజివి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం ఉమా సురేందర్ దంపతులు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నిదానాలకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మాంగీలాల్ నాయక్, కమిటీ సభ్యులు రావూరి సతీష్, నల్లమోతు వెంకటేశ్వర్లు, మల్లంపాటి పిచ్చయ్య, బ్రహ్మాచారి, మణికంఠ, ఆరేళ్ల రాజు, తిరుపతి,యూత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చించారు ,ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు



ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ భద్రతా చర్యలు చేపడుతుందని అన్నారు, పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని విధాల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, ప్రజలు స్వేచ్ఛగా, తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ,ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుండాల జడ్పీటిసీ ఎన్నికలపై రాజకీయ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి...)

కావడమే దీనికి కారణమని తెలుస్తుంది. గుండాల మండలంలో చాలా తక్కువ ఓటర్లు ఉండడంతో జడ్పిటిసికి పోటీ చేసేందుకు కొంతమంది ఇప్పటికే ప్రయత్నాలు షురూ అయినట్లు తెలుస్తుంది స్థానిక సంస్థల ఎన్నికల్లో 1జిల్లా జడ్పీ చైర్మన్ జనరల్ రిజర్వేషన్ రావడంతో ఈ రిజర్వేషన్లు గుండాల జడ్పిటిసి జనరల్ రిజల్ట్ రావడంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బి ఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీల నుంచి బయటి ప్రాంతాల నాయకులు గుండాలలో పోటీ చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తుంది. గుండాల మండలంలో 15,875 ఓట్లు ఉండడంతో గుండాలలోనే పోటీ చేయాలన్న ఆలోచన వస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. పైగా జిల్లా జడ్పీ చైర్మన్ జనరల్ రిజర్వ్‌గా ప్రకటించడంతో జిల్లాలో ఉన్న పలు రాజకీయ ప్రముఖులు గుండాలలో పోటీ చేసేందుకు పార్టీ కీలక నేతలకు ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. ప్రదానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు జడ్పీ చైర్మన్ పీఠంపై కన్ను వేయడంతో గుండాల జడ్పీటీసి స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తెలుస్తున్నట్లు స్పష్టమవుతుంది. జిల్లాలో దమ్ము పేట, గుండాల 2 మండలాల్లోనే జడ్పిటిసిలకు జనరల్ రిజల్ట్రిజర్వ్ కావడం అందులో గుండాలలో పోటీ చేస్తే గెలిచే అవకాశం ఎక్కువగా ఉంటుందన్న భావనతో పార్టీపై ఎవరికి వారే ఒత్తిడి తెస్తూ గుండాల జెడ్పిటీసి టికెట్ కోసం నాకంటే నాకు ఇవ్వాలని ఆశావాహులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు ఉన్నప్పటికీ బయటి ప్రాంతాల నుండి గుండాలకు రావాలన్న ఆలోచనను మండలంలోని కొంత మంది ద్వారా జిల్లా అధిష్టానానికి చెప్పిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మండలం, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న గుండాలలో ఎక్కువ శాతం గిరిజనులు నివసించడం జరుగుతుంది. గిరిజనులు రాజకీయంగా ఇప్పుడిప్పుడే ఎదుగుతుండగా బయట నుండి వస్తే మా ఎదుగుదలకు చెక్ పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అన్ని పార్టీలు గిరిజనులను చైతన్యవంతం చేయాలని ఒకవైపు అంటూ ఇలాంటి పరిస్థితుల్లో బయట నుండి అభ్యర్థి వస్తే ఈ మండలంలో ఉన్న నాయకులు ఏమవుతారంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ నుండి సీనియర్ నాయకుడు అశ్వాపురం వాస్తవ్యులు తుళ్లూరు బ్రహ్మయ్య, టేకులపల్లి మండలం నుండి ఏలూరి కోటేశ్వరరావులతో పాటు మరి కొందరు గుండాల నుండి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తుంది. మండలంలోని సీనియర్ నాయకులు పార్టీని కాపాడుకుంటూ వస్తున్నామని, స్థానికులకే టికెట్ కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ నుండి పినపాక గ్రామానికి చెందిన భవాని శంకర్ ముందస్తుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. గుండాల నుండి సైతం స్థానికులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు వినికిడి. ముక్తి సత్యం పోటీలో ఉంటాడని, పార్టీ ప్రకటించగా మాస్ లైన్ నుండి కోలం శాంతయ్య బరిలో ఉండడం జరుగుతుందని తెలుస్తుంది. ఉమ్మడి గ్రామపంచాయతీగా గుండాల నుండి రెండు పర్యాయాలు సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి, తిరిగి గుండాల నుండి జడ్పిటిసిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా త్వరలో జరగనున్న జడ్పీటిసీ ఎన్నికల్లో గుండాల మండలం నుంచి స్థానికులు పోటీ చేస్తారా లేక స్థానికేతరులు ఎన్నికల బరిలో ఉంటారా.. మండల ప్రజలు ఎవరిని అందరిస్తారోనన్న ఆసక్తి నెలకొంది.

## చిన్న ఇంద్రకీలాద్రి దేవాలయంలో అద్భుతం



**చర్ల, సెప్టెంబర్ ౩౦: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చిన్న ఇంద్రకీలాద్రి దేవాలయంలో అద్భు తం ఆవిష్కృతమైనది సాయం సంధ్య వేళ ఆ సూర్య భగవానుని సూ ర్య కిరణాలు నేరుగా చిన్న ఇంద్రకీలాద్రి దేవాలయంలో గర్భగుడిలో కొలువైయున్న శ్రీ దుర్గ అమ్మవారిని నేరుగా తాకాయి. ఈ అద్భుత దృశ్యాన్ని చూసి భక్తులందరూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు .సూర్య భగవానుని సూర్యకిరణాలు నేరుగా అమ్మవారిని తాకటంతో అక్కడికి వచ్చిన భక్తజనం ఇది అంతా ఆ అమ్మవారి యొక్క లీలగా భావించారు . దసరా శరన్నవరాత్రులు జరుగుతున్న ఈ సందర్భంలో ఈ అద్భుతం చోటు చేసుకోవటంతో భక్తులందరూ తమని అమ్మవారు ఎల్లవేళలా కాపాడుతారని దానికి నిదర్శనంగా ఈ అద్భుతము జరిగింది అని తెలియజేశారు.

## వీరలక్ష్మి అలంకారం లో లక్ష్మి తాయారమ్మవారు



**భద్రాచలం, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదవ రోజులో భాగంగా లక్ష్మీ తాయారు అమ్మవారు వీరలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రత్నాభరణాలు, పుష్పమాలలు, రత్నఖచిత కిరీటంతో అమ్మవారి రూపం భక్తుల హృదయాలను పరవశింపజేసింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అర్చనలు, ధూప దీప నైవేద్యాలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం వేదఘోషలతో మారుమ్రోగింది. అమ్మవారి అలంకారాన్ని చూసిన భక్తులు మంత్ర ముగ్ధులై భక్తి పరవశంతో క్షేమసంపదలు కలగాలని ప్రార్థించారు. వీరలక్ష్మి రూపం శౌర్యం, ధైర్యం, ఐశ్వర్యం ప్రసాదించే దివ్యరూపమని పురాణాలు చెబుతాయని పురోహితులు వివరించారు. ఈ పవిత్ర సందర్భాన్ని సాక్షాత్కరించేందుకు సమీప గ్రామాలే కాకుండా దూరప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో విచ్చేశారు. దేవస్థానం వైభవంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు అష్టమి సందర్భంగా మరింత ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పంచాయి.

# ఎస్టీలు ఉన్న చోట జనరల్ ఎందుకు?

- బిఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివ కుమార్.



**చర్ల, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం లో మంగళవారం ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం పార్టీ మండల నాయకులు కొండా కౌశిక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ పాల్గొన్నారు .ఈ సందర్భగా వారు మాట్లాడుతూ చర్ల మండల పరిధిలోనీ పలు ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో ఎస్టీ గ్రామాలు ఉన్నాయని అలాంటి ప్రాంతాలలో స్థానిక ఎన్నికల్లో భాగంగా జనరల్ స్థానాలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. అన్ని కులాల వారు కలిసి ఉన్న ప్రాంతాలలో ఎస్టీ రిజర్వేషన్ ని ఎలా ఖరారు చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది ఖచ్చితంగా స్థానిక అధికారుల తప్పిదమేనని బహుజన సమాజ్ పార్టీ భావిస్తుందన్నారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఏ జనాభా ఎక్కువ ఉందో ఆ జనాభా కి ఆ రిజర్వేషన్ కేటాయించాలని ఆయన కలెక్టర్ ని డిమాండ్ చేసారు .తక్షణమే స్థానిక ఎన్నికల రిజర్వేషన్ను మరల తిరిగి రీ సర్వే నిరీహించి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చెన్నం మోహన్, బాషా, గుర్రాల విజయ్, చెన్నం పవన్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి ప్రమాదకరంగా గుంతలు

- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమతులు చేపట్టాలి
- AIYF భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా



**జూలూరుపాడు సెప్టెంబర్30 (ప్రజా జ్యోతి ):** ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు ఖమ్మం నుండి కొత్తగూడెం వరకు రహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతిన్న ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు స్పందించడం లేదని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. కె.చాంద్ పాషా విమర్శించారు, దెబ్బతిన్న ఖమ్మం కొత్తగూడెం,ప్రధాన రహదారి కావడంతో వందలాది వాహనాలు ప్రయాణం కొనసాగిస్తున్నారు రహదారులు గుంతల మయం కావడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్న అధికార యంత్రాంగం స్పందించటం కరువైందని , ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ భారీగా ఏర్పడిన గుంతలను మరమ్మత్తులు చేయడం లేదని , పండుగ సమయాలు కావటంతో ప్రయాణాలు ఎక్కువ అవుతున్నాయి ప్రమాదాల బారిన వాహనదారులు ప్రయాణం కొనసాగిస్తున్నారని జూలూరుపాడు మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రహదారులను ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే మరమ్మత్తులు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## గిరిజన హక్కులపై వివాదం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** ఎన్నడూ లేని విధంగా భద్రాద్రి జిల్లాలో విచిత్ర సంఘటన చోటుచేసుకుందని, గిరిజనుల హక్కులను ప్రశ్నించే పరిస్థితులు ఏర్పడ్డాయని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి, ఆదివాసి నాయకుడు పూనెం ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం, టేకులపల్లి మండలాల జడ్పిటిసి స్థానాలను సాధారణ సీట్లుగా కేటాయించడం వెనుక రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హస్తం ఉందనే అనుమానం గిరిజనుల్లో తీవ్రంగా వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రకారం ఈ ఏజెన్సీ ప్రాంతంలో అన్ని సర్వ హక్కులు గిరిజనులకే చెందుతాయని రాజ్యాంగం చెబుతుండగా, గిరిజనుల హక్కులను హరించి తన అనుచరులకు లాభం కల్పించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.గతంలో లాగే ఈ స్థానాలను గిరిజన రిజర్వ్ స్థానాలుగా కొనసాగించాలనే డిమాండ్ చేస్తూ, దాన్ని నిర్లక్ష్యం చేస్తే "కాంగ్రెస్ హటావో – ఏజెన్సీ బచావో" నినాదం తప్పదని హెచ్చరించారు. అవసరమైతే కోర్టును ఆశ్రయించి చట్టపరంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో నాలుగు గిరిజన నియోజకవర్గాలు ఉన్నాయనీ, పార్లమెంట్ స్థానం కూడా గిరిజనులదేనని గుర్తు చేసిన ప్రదీప్‌కుమార్, ఇలాంటి పరిస్థితుల్లో గిరిజనుల హక్కులను కాదని మోసం చేయడం పొంగులేటి పతనానికి కారణమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో శాసన, పార్లమెంట్ సభ్యులు నిశ్శబ్దంగా ఉండటం గిరిజన సమాజాన్ని నిరాశ పరుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రతినిధులు తక్షణమే ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదని ఆయన హెచ్చరించారు. ఏజెన్సీ, మైదాన ప్రాంతాల భేదం తెలియక అధికారులను తన ఇష్ట ప్రకారం నడిపిస్తున్నారనే విమర్శలు పెరుగుతున్నాయని, గిరిజనుల హక్కులను ఆటపట్టించే ప్రయత్నం చేసిన రాజకీయ నాయకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన అన్నారు.

## దేవి నవరాత్రి వేడుకల్లో దమ్మపేట సొసైటీ మాజీ చైర్మన్ రావు జోగేశ్వరరావు



**దమ్మపేట, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలంలో, లింగాలపల్లి,ముష్టిబండ గ్రామాలలో బతుకమ్మ వేడుకలు,దేవీ శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకలకు కమిటీ ఆహ్వానం మేరకు దమ్మపేట సొసైటీ మాజీ చైర్మన్ శ్రీ రావు జోగేశ్వరరావు లింగాలపల్లి గ్రామానికి హాజరై అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులతో కలసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముష్టిబండ గ్రామం,యస్.సి కాలనీలో బతుకమ్మ, నవరాత్రి వేడుకల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట మండల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ యాత్రదానం పోస్టర్ ఆవిష్కరణ చేసిన కలెక్టర్



**కొత్తగూడెం,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి ):** కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఆర్టీసీ కొత్తగూడెం డిపో నూతన మేనేజర్ యు. రాజ్యలక్ష్మి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ యాత్రదానం కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా కొత్తగూడెం డిపో నందు కూడా యాత్రదానం పోస్టర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించరు. కార్గో నుండి రవాణా మంత్రి,కలెక్టర్ కు పంపినటువంటి కార్గో పార్సల్ ను వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రవి వర్మ , హనుమ,ఇస్నపల్లి శామ్యూల్ పాల్గొన్నారు.

## డిడి ట్రైబల్ వెల్ఫేర్ గా జి.అశోక్



**భద్రాచలం, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** భద్రాచలం ఐటిడిఏ విద్యాశాఖ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా జి. అశోక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతి పై బదిలీ అయిన మణెమ్మ స్థానంలో అశోక్ బాధ్యతలు చేపట్టారు. జనవరి 2012లో ఉట్నూర్ ఐటిడిఏలో ఏటిడీవోగా జాయిన్ అయిన ఆయన, తరువాత ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటిడిఏలో డిటిడిఓ, పిఒగా పనిచేశారు. ప్రస్తుతం భద్రాచలం ఏటిడిఓగా, అలాగే ఐటిడిఏ కార్యాలయంలో పీసా విభాగంలో విధులు నిర్వహిస్తూ ఉండగా, ఇప్పుడు ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యా సంక్షేమం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు .డిడి కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న హెచ్‌ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారం అందించాలని కోరుతూ, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తుమ్మలపల్లి సురేష్ ఏకగ్రీవం

- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు



**చంద్రుగొండ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో మంగళవారం దామరచర్ల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యకర్తల సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్‌ను చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి సురేష్ మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నానన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఎంతోమంది పార్టీలు మారిన తాను నమ్ముకున్న పార్టీని ఎన్నడు వీడలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి జడ్పిటిసి, ఎంపీటీసీ, లను గెలిపించుకోవడం జరిగిందన్నారు. మళ్లీ అదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల్లో కూడా తమ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## భద్రాచలం–వెంకటాపురం రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలి

- సిపిఎం నాయకుల డిమాండ్



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** భద్రాచలం–వెంకటాపురం రహదారి పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలని, తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, ఇసుక లారీల రాకపోకలను నిలిపివేయాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం పాదయాత్ర నిర్వహించి మంగళవారం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధిక లోడుతో వెళుతున్న ఇసుక లారీల వల్ల రహదారి ధ్వంసమైందని, గుంతలతో ప్రమాదాలు పెరిగి ఎంతోమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న రహదారిలో ఆర్టీసీ బస్సులు తిరగక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ.జే. రమేష్, కారం పుల్లయ్య, ఎంబీ నర్సారెడ్డి, వేపాకుల శ్రీనివాస్, గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సున్నం గంగా, భూక్య రమేష్, డి. సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**దమ్మపేట, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి ):** దమ్మపేట గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మంగళవారం దేవీ నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా ప్రాంతీయ ప్రజలు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ వేడుకల్లో అశ్వారావు పేట నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ముందుగా అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో సమిష్టిగా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మెచ్చా నాగేశ్వరరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. మెచ్చా మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు మన సమాజానికి ఐక్యత, శాంతి, భక్తి, సంప్రదాయాలను గుర్తు చేస్తాయని, ఇలాంటి వేడుకలు తరతరాలుగా భక్తి పరంపరను కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు.నవరాత్రి వేళల్లో తొమ్మిది రోజులు అమ్మవారిని వివిధ రూపాలలో పూజించే సంప్రదాయం తెలంగాణా సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, పైడి వెంకటేశ్వరరావు,అబ్దుల్ జిన్నా, పాశం ప్రసాద్, శేషాద్రి, కందవల్లి రాజు, సతీష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైనారిటీ పథకాలకు బ్రేక్

- మైనార్టీ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాకూబ్ పాషా



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన రెండు కొత్త పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించే వెబ్ సైట్ ను స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కారణంగా తాత్కాలికం గా బ్రేక్ పడిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల అభ్యున్నతికి తీసుకొచ్చిన పథకాలలో భాగంగా, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించే “ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం”, అలాగే ఫకీర్లు, దూదేకుల వంటి పేద వర్గాలకు రూ.1 లక్ష గ్రాంట్ ఇచ్చే “రేవంతన్న కా సహారా – మిస్కినో కే లియే” పథకాలు ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. ఈ పథకాల కోసం సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 6 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించగా, పేద వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్న సమయంలోనే సోమవారం సాయంత్రం 5గం. నుండి ఎలాంటి సమాచారం లేకుండా వెబ్ సైట్ నిలిపివేయడంతో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు వెంటనే అధికారికంగా ప్రకటన జారీ చేయాలని కోరారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** రెండవ సాధారణ ఎన్నికలు (జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ) ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై పలు సూచనలు అందజేశారు, ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించి ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో జరిగే రాజకీయ సమావేశాలు, సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు తదితర కార్యకలాపాలు నిషితంగా పరిశీలించబడతాయని, వాటికి అయ్యే ఖర్చులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ముద్రణలు చేయరాదని, ఎన్నికల ఫ్లెక్సీలపై ముద్రిస్తున్న వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అని ,అన్ని పార్టీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్ధనా స్థలాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, ఎన్నికల నిర్వహణపై వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో కొండూరు చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అజ్మీర సురేష్, భారతీయ రాష్ట్రసమితి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం ) సత్యనారాయణ ,సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల పోరులో సత్తా చాటాలి

- మండల బిజేపి అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండల కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల రిజర్వేషన్లపై మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ,ఈసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని, మరలా కాంగ్రెస్‌ను నమ్మితే మనం తినే అన్నంలో మనమే మట్టి పోసుకున్నట్లే అవుతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడే విధంగా పాలన చేయలేకపోయిందని, అందువల్ల ఇప్పుడు ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఆశతో చూస్తున్నారని అన్నారు. కేంద్రంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు అవకాశాలు, మహిళా సాధికారత అన్నీ బీజేపీ ద్వారానే సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ తప్పనిసరిగా విజయం సాధించాలంటే ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి బీజేపీ విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రజల సమస్యలను విని వారికి తోడుగా నిలబడాలని, ప్రజలకు న్యాయం చేసే సామర్థ్యం ఉన్న ఏకైక పార్టీ బీజేపీయే అని అందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేందుకు ప్రత్యేక శిక్షణ

- ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్



**భద్రాచలం, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** గిరిజన యువతను నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు మాస్టర్ శిక్షకుడు, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. మంగళవారం తన ఛాంబరులో మీడియాతో మాట్లాడుతూ, షెడ్యూల్డ్ ఏరియా పిసా చట్టం ప్రకారం గిరిజన యువతకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నిఖిల్, ఐటీడీఏ అధికారులు బి. రాహుల్ సూచనల మేరకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. సిమ్లా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్ఆర్పిసి మనోబ్ర శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో పలు రాష్ట్రాల నుండి మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారని, తెలంగాణ తరపున ముగ్గురిని ఎంపిక చేశారని తెలిపారు. భద్రాచలం ఐటీడీఏ తరఫున తానే ఆ శిక్షణలో పాల్గొన్నానని చెప్పారు.గిరిజన గ్రామాల్లో మత్తు పదార్థాల వలన కలిగే దుష్పరిణామాలను యువతకు తెలియజేయడం, అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రతి గ్రామంలో పవర్ ప్రజెంటేషన్ల ద్వారా చైతన్యం పెంపొందించే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణలో తెలంగాణ రాష్ట్రం తరఫున టీఎస్ఐఆర్డీ జాయింట్ డైరెక్టర్ పద్మజారాణి, ఫ్యాకల్టీ సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారని తెలిపారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె




**దమ్మపేట, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దేవీ శరన్నవరాత్రులలో భాగంగా జరుగుతున్న వేడుకలకు ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ప్రత్యేక అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



అనంతరం విద్యుత్ శాఖలో లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న కుందెన రామ్కుమార్ నూతన గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త ఇంటిలో సౌఖ్యం, సంతోషం, శాంతి కలగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసిమెలిసి ఉండడం ఒక ప్రజానాయకుడి నిజమైన ధర్మమని, ప్రజల సంతోష దుఃఖాలలో భాగస్వాములు కావడం తనకు గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికారు.

# బంధం.... భారమైపోతుంది

- బరువెక్కిన గుండెతో బ్రతుకీడ్చుతున్న వయో వృద్ధులు
- మానవత్వమా.... మేలుకోవమ్మా...!
- ఆశ్రమాలకు అమ్మానాన్నలు
- మసకబారుతున్న మలి బాల్యం
- అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:** మాయమై పోతున్నదమ్మా మనిషన్నవాడు.. మచ్చుకైనా లేదు చూడు మనసున్న వాడు.. అని సినిగేయ రచయిత ఓ చలనచిత్రంలో గీతం రాశారు.. నేటి సమాజంలో అది అక్షరసత్యమౌతుంనేది వీటివల జరుగుతున్న అనేక సంఘటనను బట్టి తెలుస్తుంది. తల్లి, తండ్రి, గురువు, దైవం అని, మోక్షం సంపాదించేందుకు అనునిత్యం మొక్కే దైవం, మన జీవితాన్ని తమ ప్రజ్ఞతో తీర్చిదిద్దే గురువుకు సైతం తల్లి, తండ్రి తర్వాత స్థానం దక్కింది సనాతన ధర్మంలో, జీవిత చరమాంకం... ఎవరికైనా ఇది సరదాగా ఆహ్లాదంగా సాగితే అంతకంటే ఆనందం ఉండదు తమ పిల్లలు, మనుమలుతో సరదాగా సాగాల్సిన మలి బాల్యం నాలుగు గోడలకు పరిమితమవుతోంది. తల్లి నవమాసలు మోసి, రెక్కలు వచ్చే వరకు తండ్రి తన భుజానమోస్తే , కడుపార కన్న కొడుకులే కనిపెంచిన తల్లిదండ్రులను చూసేందుకు నువ్వంటే నువ్వంటూ వంతులు వేసుకునే పరిస్థితి దాపురిస్తుంది అంటే ఆవేదనతో మలిబాల్యం ఆత్మహత్య చేసుకుంటుంది. వయోభారం తమకు భారం అవుతుందంటూ తల్లితండ్రుల బాధ్యత కొందరు సుపుత్రులు గాలికి వదిలేస్తున్నా సంఘటనలు గుండెలు బరువెక్కించేలా చేస్తున్నాయి.కడుపు మాడ్చుకొని కన్నపేగును పెంచిన, తమకు తమ సంతానమే పిడికెడు మెతుకులు పెట్టేందుకు వెనకాడుతున్నారన్న భాధ వృద్ధాప్యంలోని వృద్ధులు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సమాజంలోఉన్నత స్థానంలో ఉండి, పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వారు కూడా జన్మనిచ్చిన వారికి కడుపు నింపలేక వారిని చూడటంలో చిన్న, చిల్లరి మనుషులు గానే మిగిలిపోతున్నారు.

### కనిపెంచిన వారి క్షేమం పట్టని ప్రబుద్ధులు...

గడచిన కాలంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో ఇంట్లో వృద్ధులే పెద్దలుగా వెలుగొందేవారు రాను రాను ఆ పద్ధతి మసకబారిపోయింది.ప్రస్తుత కాలంలో ఆ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతూ భార్య, భర్త పిల్లలు అన్నట్లుగా చిన్న కుటుంబాలుగా రూపాంతరం చెందుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెద్దలపై ఆకుటుంబంలో పుట్టిన పిల్లలకు సరైన అవగాహన లేకపోవడం వారిని వృద్ధులకు దగ్గర చేయడంలో తల్లిదండ్రులు విఫలం అవుతున్నారు. భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోవడం కూడా ఓ కా రణమని నిపుణులు చెబుతున్నారు బ్రతికుండగా తల్లిదండ్రులు పట్టించుకోవడంలో కొందరు ప్రబుద్ధులు దారుణంగా వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు.

### వయోభారంతో పనులు చేసుకో లేకపోతే బయటకు గెంటేస్తారా...?

వయోభారంతో పనులు చేసుకోలేకపోవడంతో కొందరు వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారు ఆస్తి తమ పేరుపై రాశాక తల్లిదండ్రులను రోడ్డుపై వదిలేస్తున్నావారే అధికం. నిత్యం మనకు రహదారుల వెంట అటువంటి వృద్ధులు తారసపడుతూనే ఉంటారు. వారిలో సుపుత్రులు ఇంటిలో నుంచి గెంటేసినవారి శాతమే ఎక్కువ. అవసరాలు చూడాల్సిన సంతానం వారిని వృద్ధాశ్రమాలలో, బస్టాండ్ లలో, రద్దీ ప్రదేశాల్లో వదిలి వెళ్ళిపోతున్న తీరు చూస్తుంటే సభ్య సమాజం తలదించుకుంటుంది. నోటి మాట రాక తమ అవసరాలు తాము తీర్చుకోలేక చాలామంది వృద్ధులు రహదారుల వెంట బ్రతికిడుస్తున్నారు. ఆకలికి తట్టుకోలేక ఆనాథ శవాలుగా మరిపోతున్నారు.



## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే చట్టప్రకారం శిక్షార్హులే


### పి.నాగరాజు... సర్కిల్ ఇన్స్పెక్టర్



వయోవృద్ధులైన తల్లిదండ్రులను చూడని బిడ్డలపై సీనియర్ సిటిజన్స్ చట్టం 2015 ప్రకారం కేసులు నమోదు చేసి శిక్ష పడేలా చేస్తాం. మా దృష్టికి తీసుకొస్తే తప్పక చర్యలు తీసుకుంటాం తల్లిదండ్రులను చూసుకునేలా కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తాం. ఏ ఇంటికైనా తల్లి తండ్రులు పెద్దరికం వహిస్తుంటే ఆ ఇల్లు ఆనందంగా ఉంటుంది.

### వయోవృద్ధులకు ఎలా అండగా ఉండాలి

వృద్ధాప్యం అనేది ఓ భిన్నమైన జీవన దశ! కాలంతో పాటే యవ్వన ఛాయలు కరిగిపోతూ ఉంటే.. దశాబ్దాల శ్రమ ఫలితంగా శరీరం అరిగిపోతోందన్న సంకేతాలు ఆరంభమవుతూ ఉంటాయి.. వారి అంశాలుగా తర్వాత తరమైన మనం వారి పట్ల జాగ్రత్తలు తీసుకుంటే ఈ మలిదశను ఎంతో ఆ నందంగా గడిపేలా చెయ్యొచ్చు .నిజానికి వృద్ధాప్యంలో పలకరించే సమస్య లు వారి అవసరాలూ భిన్నంగా ఉం టాయి. చాలా సార్లు వ్యాధుల లక్షణా లూ, వృద్ధులకు చెయ్యాల్సిన చికిత్స లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా వేరుగానే ఉంటాయి. అందుకే వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధతో మనం కృతజ్ఞత పూర్వకమైన భావనతో చేయగలిగితే ఎంతో కొంత వారి రుణం తీర్చుకున్నట్లే.



## గంజాయి రహిత మండలంగా పినపాక మారాలి

- సీఐ వెంకటేశ్వరరావు

**పినపాక, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి ):** పినపాక మండలాన్ని గంజాయి రహిత మండలం గా మార్చాలని ఈ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు గ్రామ యువతకు సూచించారు. మంగళవారం ఈ.బయ్యారం క్రాస్ రోడ్డు లో,ఏడూళ్ల బయ్యారం సీఐ ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలో గంజాయి సేవించడం వలన కలిగే నష్టాలను వివరించారు . గంజాయి సేవించిన అమ్మిన ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం ఉన్న శిక్షల గురించి వివరించారు, ఇటీవల నమోదు అయిన గంజాయి కేసు లో వ్యాపారం చేసే ముద్దాయిల కి సంబంధించి 23 లక్షల విలువ గల వాహనాల మీద ఈ చట్టం ప్రకారం ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గంజాయి రహిత గ్రామం గా ఉండాలని సీతంపేట గ్రామ ప్రజలకు తెలిపారు.ఎవరైనా గంజాయి ఉపయోగించితే పోలీస్ కీ సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో యస్ ఐ సురేష్, ఎ యస్ ఐ మల్సూర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

